పాల్ పేరు ఎక్కువ
పైరసములనూ ఉపయోగించి
పారసములనూ పెచ్చుము



సాధారణ బ్లేడు
నాలుమంగల కత్తివరె
నిటారు కలిగి
మెడను అంచుతో
ఉటుంది.

గడ్డము ఎత్తుదవ్వలపు
అనుకూలంగా
నందుటకు వీలులేక
చేటుచేసినట్లు గీస్తుంది.



పాల్ బ్లేడు
నీడు మంగలి కత్తివరె
రొంది సానపెట్టబడింది.

అందు ఎల్లప్పుడూ
చర్మాని కనుకూలంగా
గీస్తుంది - అందుచే
లవదు నమసరంలేదు.
పైగా నాక్కువ కాలం
మన్నుతుంది.



పాల్ రెండంచులది

PAL

అమెరికనుల
అపూర్వ
నిర్మాణం
PBC. 6 Tel

పాలిపిన పెట్టబడిన నన్ రేజరు బ్లేడు

అన్ని పరియైన సేఫ్టీ రేజరు బ్లేడ్లపైన అమోఘంగా అమరుతాయి

శంకర్ యేజన్సీస్, 205 ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

వైద్యంచేస్తే రొమ్ముపడిశం పుట్టారసి, న్యుమోనియాలోకి దించుతుంది. జాగ్రత! విషనివారక ఆఘ్రాణ గుళికలైన పెప్సును తీసుకోండి. పెప్సు నోటిలో కరిగి నప్పుడు, దానిలోని ఔషధసారం శ్వాసజ్వారా ఊపిరితిత్తులలోనికి పోయి అచట క్రిములను సంహరించును. దగ్గు, పడిశము, గొంతునొప్పి, యిన్ఫ్లూయంజా, రొమ్ముపడిశము తదితర గుండెవ్యాధులకు పెప్సు సిద్ధౌషధము.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుము.
మందు వర్తకు లందరివద్ద దొరకును.



అన్నిసమయములందు శ్రేష్ఠమైనవి.
పేలరకం గోడుమలు. పెప్పు. స్టూకోను. పాలమీద తయారయినవి.

మాతృస్వభావం

"ఉ వ్వి"

"అయ్యో! అలా అధాయిత్యం చేయకూడదు! నెమ్మదిగా పడుకోమ్మా" నర్సు శశిని వారించింది.

"నాకు వద్దు! నాకీపిల్ల అక్కర్లేదు! నేను భరించలేను. నంచేయండి!" అంటూ శశి, గిలగిలా తన్నుకున్నది. అరిచింది. ఆ అరుపులకి మరికొందరు నర్సులు పరుగెత్తుకువచ్చారు. లేడీడాక్టరూ వచ్చింది. ఎంతచెప్పినా వినదు. గర్భంలోవున్న శిశువుని నంపేయమంటుంది. ఆ శిశువు తనది కావంటుంది. అరుస్తుంది. గోలచేస్తుంది— ఆహారం తీసుకోదు. దగ్గిర ఎవ్వరూ లేకపోతే గర్భంలోని శిశువుని హత్యచేసేదే. పస్తుంది, ఆత్మహత్య శిశుహత్య చేద్దామని ఎంతో ప్రయత్నించింది. అందువల్లే నర్సులు ఎప్పుడూ కాపలా వుంటారు. రబ్బరు గొట్టాలతో, ముక్కుద్వారా ఆహారం బలవంతంగా పంపుతున్నారు.

"పాడుముండలు—గుండాలులు! నా కొద్దు అంటూంటే!"

అరుస్తుంది—జుట్టు పీక్కుంటుంది— కన్నీళ్ళు కారుస్తుంది.

బాధ—ఆవేదన—కచ్చు—ద్వేషం ఆ మె కళ్ళల్లో మండిపోతూంది. తనని తనే అనుశాసించుకుంటుంది. నర్సు యామరి పాటుగా వున్నపుడు ద్వేషంతో, పిడికిలితో గర్భాన్ని బాదుకుంటుంది. అయినా గర్భంలోని శిశువుప్రాణం పోలేదు. ఎంత అయిష్టమయినా, ఎంత ద్వేషమయినా, ఆ రక్షిగర్భంలో, శిశువు దినదినానికీ పెరుగుతూంది. సకాలానికి దర్శనమివ్వ నిశ్చయించుకుంది. విధి నిర్ణయాన్ని అతిక్రమించటం తల్లికైనా సాధ్యపడుతుందా?

"అయ్యో! అయ్యో! బాబో! చంపండి! నరకండి!" శశి అరుస్తుంది. నర్సు పరుగెత్తుకువచ్చింది.

"ఏం? ఏమిటి?"

"అమ్మో! నెప్పి! బాబో! నెప్పి!" గట్టిగా పెడుతోంది శశి.

"అమ్మయ్య! నెప్పులు వచ్చాయి!" అన్నది నర్సుమరో నర్సుతో.

"బ్రతికొంబాబూ!" అన్నదానర్సు.

"నాకీపిల్ల వద్దట్టా! చంపండి! నరకండి! నాకొద్దు!"

శశి అరుస్తుంది - ఏడుస్తుంది. నర్సులు పరుగెత్తారు. "డెలివరీ" గదికి తీసుకెళ్లేందుకు తోపుడుబల్ల వచ్చింది.

"నాకొద్దు! నాకొద్దు! నేపాలివ్వను! చంపేస్తా!"

బల్ల వెళుతూంది-శశి అరుస్తూంది. వార్డులోని వారంతా ఒక్కనిట్టూర్పు విడిచారు. పాపం! అన్నారు కొంతమంది. అయ్యో పాపం! అన్నారు మరికొంతమంది. శశికథ వింటే ఎవరికి సానుభూతి కలుగదు?

"పాకిస్థాన్ జిందాబాద్! పాకిస్థాన్ జిందాబాద్!"

భయంకర ప్రళయ నినాదాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అయిదువందల గొంతులు ఒక్కపెట్టుగా హోరుమంటున్నాయి.

ఇంట్లో శశి, శశితల్లీ, రొట్టెలు కాలుస్తున్నారు. ఆగోల ఏమిటో వారికి తెలుసు. క్రితంనాటి ప్రొద్దున్న ఆ అరుపులవల్ల కలిగిన ఫలితాలు చూశారు. ఆయిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూశారు. ఆయిద్దరి స్త్రీల చేతులూ జలపరించాయి. ఆధీకర నినాదాలు యింటి గోడల్లోంచి ప్రతిధ్వనిస్తున్నాయి. తల్లీ కుమార్తెల ముఖాలలో ఒకప్రశ్న అదేప్రశ్న—యీనాడు యీ దేశంలో అనేకులముందు కొరివిపెయ్యపు నాట్యం చేస్తూంది. తలుపు చప్పుడయింది. శశి లేచింది.

"నువ్వుకిందు - నేను తీస్తాను!" తల్లి వెళ్లింది. తల్లి వెనుక శశి వెళ్లింది.

"ఎవ్వరు?"

"అమ్మా తలుపు త్వరగా తెరు." తలుపు తెరిచారు. పదిపదారేళ్ళ రమేష్ లోపలికి వచ్చాడు. అతని పుంగరాలజుట్టంతా రక్తంతో తడిసిపోయింది. చొక్కా చినిగిపోయింది. చిరుగుల్లోంచి లోతయినగాయాలు కనిపిస్తున్నాయి.

"నాయనా!" అంటు తల్లి నిశ్చాంతపోయింది అనికి ఏడుపురాలేదు.

"రమే—" అరిచింది శశి.

"అమ్మా! భయపడద్దు! ఏడవద్దు! నేను వెళుతున్నాను. ఇక మళ్ళీరాను. నెప్పి పోటానికి వచ్చా!" తల్లి ఏడుస్తూ, గాయాలకి కట్లుకట్టటానికి చీరకొంగు చించింది.

"కట్లు అనవసరం! కనీసం ఒక తురక ప్రాణానన్నా బలితీసుకోపోతే నాన్న ఆత్మకి శాంతిపుండదు. నే వెళుతున్నాను." అన్నాడు రమేష్.

"ఆ!" తల్లి మూర్ఛపోయింది.

"నాన్న—నాన్న—ఏ మయ్యాడు? నెప్పు?" శశి అరిచింది వణికిపోతూ.

"ఏ పనుతాడు? తురకలకి రక్తతర్పణం చేశాడు. తురకల కత్తులకి బలిఅయ్యాడు. ఇంటినుమ్మం ముందే పడుతున్నాడు చూడు. నేనూ పోతున్నాను. నేనూ బలి అవుతాను. కాని స్వాధీనపరచిన తురక ప్రాణాలు తీసి, మరి పోతాను." శశి నమ్మలేకపోయింది.

"పాకిస్థాన్ జిందాబాద్!" తలుపు గడనుండి క్రింద పడిపోయింది. "వందే మాతరమ్!" అంటూ రమేష్ ఒక్క గంతు వేశాడు. ఒక తురకహృదయంలోకి రమేష్ కత్తిని దింపటం శశి చూసింది. మరుక్షణం రమేష్ మీంచి పాదాలు జారిపోనున్నాయి.

పదిమందికి పైగా తురకలు యింట్లోకి వచ్చేశారు. కుర్చీలు, బల్లలు, పటాలు పగులుతున్నాయి. కేకలు అల్లరి గోల.

"పాకిస్థాన్! జిందాబాద్!" నుమ్మం ప్రక్కనే మూర్ఛపడివున్న శశితల్లి మెడ మీద పొడుపడింది.

"అమ్మా!" ఒక్కగంతున శశితల్లిని చేరింది.

మనిషిపై కాలువేశాడని ఆ తురకకి తెలీదు. ఒంగాడు మూర్ఛపడివున్న ఆ స్త్రీవైపు చూశాడు. తలెత్తి శశివైపు చూశాడు. వికట, వికృత, మందహాసం, అతనిముఖంపై క్రూరంగా వెలిగింది.

"శశి!" అన్నాడు.

శశి అతన్ని చూసింది. నిశ్చాంతపోయింది. అతనే అబ్దుల్. ప్రక్కనింటి అబ్దుల్. పౌతిక సంవత్సరాల అబ్దుల్ అందమైన అబ్దుల్. తననిప్రేమించిన అబ్దుల్.

అబ్దుల్ శశిని ప్రేమించాడు. నీళ్ళకోసం చెరువుగట్టుకి వెళ్లినపుడల్లా, శశిని కలుసుకుంటాడు. ప్రేమించానని చెబుతాడు. పెళ్లి చేసుకోమంటాడు. శశి అబ్దుల్ ప్రేమని రాకరించింది. సుధీర్ అనే యింకో యువకునికి, చిన్నప్పుడే తన హృదయమూ, ప్రేమా అర్పించుకున్నది. రేపో మాపో సుధీర్‌నే పెళ్లిచేసుకో నిశ్చయించుకున్నది. ఈ విషయం తెలిసే అబ్దుల్, శశిని బాధించాడు. బ్రతిమాలాడు, ఏర్పాడు, శశి లొంగలేదు. బెదరించాడు కాని లొంగలేదు. అతనిగర్వం, ఆత్మాభిమానం దెబ్బతిన్నాయి. కచ్చపట్టుకుంది. కసిదీర్చుకుంటానని చెప్పాడు.

"అబ్దుల్!" అన్నది శశి.

వికటంగా నవ్వాడు. నేలపై మూర్ఛపడివున్న శశితల్లిని మళ్లీ చూశాడు.

"పాకిస్థాన్! జిందాబాద్!" అంటూ ఆమె ముఖాన్నీ, గొంతునీ, దేహాన్నంతట్నీ బూడ్సు కాళ్ళతో తొక్కాడు.

"అమ్మా!" నేలపై పడిపోతూంది శశి.

చేతుల్లోకి తీసుకున్నాడు అబ్దుల్. శశి వెనుగులాడింది; చేతులు కరిచింది అరిచింది.

శశిని ఎత్తుకుని మేడపైకి తీసుకెళుతున్నాడు అబ్దుల్. ఆమె ముఖాన్ని ముద్దులు పెట్టుకున్నాడు బుగ్గలు కొరికేశాడు.

అరిచింది గిజగిజతన్నుకుంది; ఏడ్చింది.

అబ్దుల్ ఆమె ఏడ్పుకి లొంగలేదు.

"పాకిస్థాన్! జిందాబాద్!" అంటూ శశి నెత్తుకొని మేడ మెట్లు ఎక్కుతున్నాడు. అతని ముఖంలో తృప్తి, సంతోషం రాక్షసత్వం మృగత్వం.

"శశి!" శశికి అరుపు వినిపించింది. శశి ప్రాణాలు లేచిపడ్డాయి. అబ్దుల్ చేతుల్లో పెనుగులాడుతూ, తల తిప్పిచూసింది.

"శశి!" క్రింద నిలుచుని సుధీర్ పిలుస్తున్నాడు.

"సుధీర్!" హీన కంఠస్వరంతో అరిచింది శశి.

సుధీర్ ఆగాడు. అబ్దుల్ చేతిలో శశిని, ఒక్కక్షణం నివ్వెరపోయి చూశాడు. పరిస్థితి అవగాహన చేసుకుని, "వందే మాతరమ్!" అంటూ ఒక్క పురుకు పురికాడు. ఆ అరుపు వినగానే అబ్దుల్ వెనక్కి తిరిగాడు. సుధీర్‌ని చూసిన తక్షణమే, పాకిస్థాన్, జిందాబాద్! మారో! మారో!" అరిచాడు అబ్దుల్.

శశివైపు వస్తున్న సుధీర్ తలపై బాంబు పడింది. పుర్రె పగిలింది. నేలపై రక్తం ప్రవహిస్తూంది; మెరుస్తూంది. ఈదృశ్యం చూడగానే శశి మూర్ఛపోయింది.

శశికి తెలివి వచ్చేటప్పటికి ఆమె ఆస్పత్రిలో వుంది. నర్సులు ఆమెచుట్టూ మూగారు. పోలీసులూ మిలిటరీ ఆఫీసరు- లేడీ డాక్టరు ప్రక్కనే నిలుచున్నారు. అందరి ముఖాలు తేరపార చూసింది. తన దేహం చూసుకుంది. మొహం, చేతులు, కాళ్ళు, రొమ్ము, వడి లు, కట్లుకట్టివున్నాయి.

నొప్పి, సుంట, బాధ. మళ్ళీ కన్నుమూసుకుంది. నిద్ర. ఆస్పత్రిలోనే శశి రోజులు గడిచిపోతున్నాయి. తల్లీ, తండ్రీ, తమ్ముడు, సుధీర్, ఏమయ్యారని అడగలేదు. తనకి తెలుసు-ఏమయ్యారో తనే చూసింది. ఆ దృశ్యాలు కన్నుముందు నాట్యం చేస్తున్నాయి. తనెక్కడవుందో అడగలేదు. అదీ అనవసరం. ఏమవుతోంది? గాయాలు మానిపోతున్నాయి. నలలూ రాల్లిపోతున్నాయి.

"నా కడుపులో ఏదో కదులుతున్నట్టుంది." అన్నది శశి, నర్సుతో ఓరోజున.

"ఏదో కదులుతున్నట్టుంటమేం? కదులుతూంది." వేళాకోళంగా నర్సు, నవ్వి వెళ్లిపోయింది. శశికి అర్థంకాలేదు. ఇంకో రోజున నర్సుని పిలిచి అదేవిషయం చెప్పింది.

"ఏం చిన్నపిల్లవమ్మా నువ్వు! పెళ్లి నట్టు! ఏదో కదులుతే!" అన్నది నర్సు.

శశి ముఖంలో మార్పులు వచ్చాయి. "ఏ దో కదులు? ఏ దో కదులు?" అనే మాట, వందసార్లు ప్రతిధ్వనించింది కలవరపడి పోయిన మనస్సులోని ఆలోచనల్ని కూగుస్తుంది.

సుధీర్ పోయాడు - తన గర్భవతి - అబ్దుల్ మార్పులో-బలవంతం. ఛీ! మరొక్కగుడు-అబ్దుల్! ఛీ!

"నాకీ పిల్లవద్దూ!" కేక పెట్టింది. గిలగిలా తన్నుకుంది-అరిచింది. "చంపేయండి! నాకీ పిల్లవద్దు!" ఏడ్చింది.

"నరకండి! విషంయివ్వండి! చంపండి! నాకీ పిల్లవద్దు!"

గర్భంలో వున్న శిశువుపై అపరిమిత ద్వేషం. చేతులు కట్టేసారు-బలవంతంగా ఆహారం పెట్టారు. కాపలా కాశారు.

శశి గోల తగ్గలేదు. ఏడ్చింది-అరిచింది-అందర్నీ ద్వేషించింది. నెప్పులువచ్చాయి. 'డెలివరీ' గదికి తీసుకెళ్లారు.

అరుస్తూంది-గోల చేస్తూంది.

* * *

శశి ప్రసవించింది. అరుపులతో అలసిపోయి, స్పృహతప్పింది. తెలివిరాగానే.

"బిడ్డ కుశలంగానే వుంది!" అన్నది డాక్టరు శశితో.

"నంచేయండి! నాదికాదు! నాకొద్దు"" అరిచింది శశి.

"నీ కక్కర్లేకపోతే నే పెంచుకుంటాలే!" అన్నది ఓనర్సు. ఆనర్సువైపు శశి ఒక్కక్షణం చూసింది. "ఏంపిల్ల?" సంబేపిస్తు అడిగింది.

"ఆడపిల్ల-చూస్తావా?"

"నరకండి! చంపండి! నాదికాదు!" శశి అరిచింది. నర్సులంతా నవ్వారు.

శశిని మళ్లీ వార్డుకి తీసుకువచ్చారు. శశి శశికి రెండుగజాలమారంలో, వుయ్యాలలో పిల్ల. వీరిద్దరికీ మధ్య కాపలానర్సు.

అర్ధరాత్రి నర్సు, వుయ్యాలకి ఆనుకునికునిపోట్లు పడుతూంది. నెమ్మదిగాలేచి, శశి, వుయ్యాలని సమీపించింది. చిరునవ్వు పాప పెదవులపై తాండవిస్తుంది. ప్రపంచ బాధలు యింకా ఆపాపని అంటలేదు. నిశ్చలంగా, నిద్రిస్తుంది. శశి రెండుచేతులూ వుయ్యాలలోకి పోనిచ్చింది. ఉయ్యాల కదిలింది, నర్సు లేచింది. శశి రెండుచేతులూ పట్టుకుని మంచంమీదికి తోసింది.

"పడుకో! ఏమిటీ అధాయిత్యం?" అంటూ గుడ్లెళ్ళ చేసిందనర్సు.

"నాపాప! నాకివ్వండి! నాది!" ఒక పెద్దకేక పెట్టింది శశి. శశిలో యీవింత మార్పు నర్సుకి అర్థం కాలేదు.

"ఇవ్వను—" అన్నది నర్సు.

"నాపాప! నాకివ్వండి! నాది! నాపాప!"

అరిచింది. గోలచేసింది — ఏడ్చింది. మరి నలుగురు నర్సులూ, లేడీ డాక్టరూ వచ్చారు. జరిగిందేమిటో అడిగి తెలుసుకున్నది.

"అయితే నీపాప నీకు కావాలా?" లేడీడాక్టరు శశిని అడిగింది. శశి తల ఊపింది-సిగ్గుతో-అలసటతో,

నవ్వుతూ, పాపని శశి ప్రక్కనపడుకోబెట్టింది. డాక్టరు. అందరూ ఆశ్చర్యంతో శశిని చూస్తున్నారు.

రెండు నిముషాలు పిల్లవైపు చూసింది. మరుక్షణం పిల్లపై ముద్దుల వర్షం.

"నాదాది! నాబంగారు! నాపాప! నాది!" పాలివ్వటానికి పమిట తొలగించింది శశి.

"మాతృస్వభావం!" అన్నది, పక్కమంచంపై పడుకున్న, గతరాత్రి ప్రసవించినస్త్రీ. "మాతృస్వభావం!" ప్రతిధ్వనించారు అంతా.

వేలము అమ్మకము

గవర్నమెంటు వేలముదారులైన వారీ అండ్ కంపెనీవారిచే, మద్రాసులోని D.R.C.(D)వారి యిన్‌స్ట్రక్షన్సు క్రింద, యీనెల 24-వ తేదీ ఉ॥ 10 గంటలకు కందుకూరులో భతిబ్‌వారి వీధియందు, ఎస్. హాజీ సాహెబుగారి గోడౌనువద్దను, అదే రోజు ఉదయము 11 గంటలకు, కందుకూరులో 902, బిగ్ స్ట్రీటునందు, మదాలి సింగయ్యగారి గోడౌనువద్దను, 25-వ తేది ఉదయము 10 గంటలకు సూటూరు క్లాత్ మర్చంటు, గుడివాడ గోపయ్యగారి గోడౌను వద్దను భారీ ప్రమాణములలో కే. ఓ. ప్రైవేటిన్నులు వేలము వేయబడును.

బవిష్టు ఏహేతువువలన అగిపోయినను, పరిపాలనమైన బుతుస్రవరిని (గవర్నమెంటు రిజిస్టరు) నేనించినదో ఒక రోజులో ఆరిగి యుపద్రవారంభ మొదలుపెట్టును. రూ 3/-
నంతానరోగమునకు పర్సనల్ టాన్కానికము-రూ 2/
ఎల్లకాలము రూ 4 8-0. వి. పి. అదనాలు 13

ఒబ్బుబీజవటు నిత్యకాయవాపు. బురదకాలు. ఒబ్బుబీజము. పాదరోగము. వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొదటిదాడుట. నొప్పి.వాపు. శీఘ్రమే పోవును. ప 3 లోనికి మందు రూ 2/- వి. పి. అదనాలు 0-13-0.

మకరధ్వజ తుందు	1 కి రూ	8-0-0
వ్యవసప్రాశ టిన్ను	1 కి ..	2-8-0
ద్రాక్షారిష్ట సీసా	1 కి ..	2-8-0
అశోకారిష్ట ,,	1 కి ..	2-8-0
కారిదాద్యరిష్ట సీసా	1 కి ..	2-8-0
దశకానంస్కార్ (పర్లకు)		రూ 1/-

Kaviraj R. N. CHAKRAVORTY (F. I.)
Bhowanipore : : Calcutta 25
Stockist: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, Madras.



NTK192 T

"ఆరోగ్యానికి! అంతః పరిశుభ్రతయే ప్రధానం"

రోజూ ఒక గ్లాసుడు ప్రకాశవంతమైన ఆండ్రూస్‌ను సేవించడం అనే నియమాన్ని అనుసరించడం చాలా చిన్నపని. దీనిమూలంగానే శరీరారోగ్యానికి ప్రధానమైన అంతఃపరిశుభ్రత చేకూరుతుందనే యథార్థసత్యాన్ని గ్రహించి ప్రజలందరూ స్వానుభవంమీద గ్రహించుకొన గలుగుతున్నారు ఆండ్రూస్‌ద్వారా అంతఃపరిశుభ్రత అనే సూత్రం వంటిన ఆనందకరమైనది. ఎందుకంటే. అది ఆరోగ్యప్రదమైన శక్తిప్రదాయకమైన పానీయం గనకనే. ఆరోగ్యానికి దంపచేసి, ఉత్సాహం, చురుకుదనం ఉత్పన్నం జేస్తుంది. శరీరానికి బాధలేకుండా సక్రమంగా పనిచేస్తుంది. కాబట్టి. ఆండ్రూస్ చిన్నపెద్దలందరికీ ఆదర్శప్రాయమైన విశేషసాధనగా పనిచేస్తుంది. అది ఎవిధంగా పనిచేసి మీ ముఖవర్చస్సును రోద్భటుచుందో పరిశీలించండి.

మొదట ... ఆండ్రూస్ నోటిని, నాడరను ఉత్తేజపరిచి, ఉల్లాసం కలిగిస్తుంది.
తరవాత .... అది జీర్ణకోశంలో ప్రవేశించి, అమ్లాన్ని పోగొట్టుతుంది.
తదనంతరం .... ఆండ్రూస్ యకృత్తును సక్రమస్థితిలో పుంచి, పైత్యాన్ని నివారిస్తుంది.
తుట్టతుదకు .... అంతఃపరిశుభ్రత పూర్తి అదనాలిచి. ఆండ్రూస్ ప్రేగులను ఉత్తేజపరుస్తుంది. అది దాదాపుగా విషపదార్థాలను పారదోలి, సులభత్వాన్ని పోగొట్టి, రక్తంలోని వేడిని తగ్గించి, దానిని ఉత్తేజపరుస్తుంది.

ANDREWS
ఆండ్రూస్ లివర్ సాల్ట్
వలనపచేసి-ఉల్లాసం-చురుకుతనం కలిగిస్తుంది